గిరిజనుల అభ్యున్నతికి కృషి

- తండాలకు బీటీ రోడ్లు, పంచాయతీల భవనాల నిర్మాణం
- తాండూరు ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి
- పాఠ్య పుస్తకాల్లో సేవాలాల్ జీవిత విశేషాలు చేర్చాలి
- గ్రామాల్లో సేవాలాల్ చిత్రపటానికి నివాళులర్పించిన పలువురు ప్రజాప్రతినిధులు

తాండూరు, ఫిబ్రవరి 15 : గిరిజనుల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి చేస్తుందని తాండూరు ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం సేవాలాల్ జయంతిని తాండూరు నియోజకవర్గంలో నిర్వహించారు. తాండూరు పట్టణంలోని సేవాలాల్ విగ్రహానికి ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ స్వప్నతో పాటు గిరిజన నాయకులు పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బి.మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం అధికారికంగా సేవాలాల్ జయంతిని నిర్వహిస్తుందన్నారు. ప్రతి తండాకు బీటీ రోడ్లు, పంచాయతీల భవనాల నిర్మాణం చేపడుతామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గిరిజన సంక్షేమ వసతి గృహాలతో పాటు విదేశాల్లో ఉన్నత చదువులకు విద్యార్థులకు ఆర్థిక సహాయం అందిస్తామన్నారు. వెనుక బడిన కులాల అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ చేపట్టి ప్రజల ఆర్థిక ప్రగతికి ప్రాధాన్యం ఇస్తామని చెప్పారు. తాండూరులో బంజారా భవన నిర్మాణానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. మున్సిపల్ చైర్‌పర్సన్ స్వప్న మాట్లాడుతూ సేవాలాల్ గొప్ప మహనీయుడని పేర్కొన్నారు. పెద్దేముల్ జడ్పీటీసీ ధారాసింగ్, బంజారా సంఘం నాయకులు, విఠల్‌నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వం సేవాలాల్ మహరాజ్ వేడుకలను అధికారికంగా నిర్వహించడం చాలా సంతోషమన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, గిరిజన నాయకులు పాల్గొన్నారు.


తాండూరు: సేవాలాల్ జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ స్వప్న

ఊరెంటితండాలో సేవాలాల్ మహరాజ్ విగ్రహప్రతిష్ఠాపన

పెద్దేముల్ : గిరిజనుల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహరాజ్ సేవలు చరిత్రాత్మకమని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని ఊరెంటి తండా గ్రామంలో సేవాలాల్ మహరాజ్ జయంతిని పురస్కరించుకొని స్థానిక జడ్పీటీసీ ధారాసింగ్, స్థానిక నాయకులతో కలిసి సేవాలాల్ మహరాజ్ విగ్రహాన్ని ఆవిష్కరించి పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సేవాలాల్ మహరాజ్ సంస్కరణలను యువత ఆదర్శంగా తీసుకొని ఆయన అడుగుజాడల్లో కొనసాగాలన్నారు. అనంతరం గ్రామంలో భవనీమాత, సేవాలాల్ మహరాజ్ మందిరాల వద్ద నిర్వహించిన భోగ్ భండార్‌లో పాల్గొని పూజలు చేశారు. అదే విధంగా సేవాలాల్ మహరాజ్ జెండాను గ్రామస్తులు, గిరిజనులతో కలిసి ఆవిష్కరించారు. కార్యక్రమంలో సర్పంచ్ టోప్యానాయక్, ఉపసర్పంచ్ నగినాగోపాల్ నాయక్, జడ్పీటీసీ ధారాసింగ్, మండల ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు ధన్‌సింగ్, నాయకులు మహిపాల్ రెడ్డి, జితేందర్‌రెడ్డి, నారాయణరెడ్డి, వెంకట్‌రాంనాయక్, నర్సింహులు, గోపాల్, రామునాయక్, బాబూసింగ్, శోభమ్మ, రవినాయక్, నర్సింగ్ నాయక్, రతన్, జయరాం, తుకారం, ఢాకునాయక్, నవీన్ జాదవ్, గిరిజన నాయకులు, యువకులు, మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

సేవాలాల్ మార్గంలో యువత నడవాలి

బషీరాబాద్ : యువత సేవాలాల్‌ను ఆదర్శంగా తీసుకోవాలని తాండురు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి అన్నారు. గురువారం బషీరాబాద్ మండల కేంద్రంలో సద్గురు సంత్ సేవాలాల్ మహరాజ్ విగ్రహాన్ని ఆవిష్కరించి, జయంతి వేడుకల్లో పాల్గొన్నారు. అనంతనం ఏర్పాటు చేసిన సభలో వారు పాల్గొని మాట్లాడారు. జిల్లాకు సేవాలాల్ జయంతి ఉత్సవాల నిర్వహణకు రూ.50 లక్షలను మంజూరు చేయాలన్న విషయాన్ని ముఖ్యమంత్రికి యావత్ గిరిజన సోదరుల తరపున తెలియజేశానన్నారు. వచ్చే సంవత్సరం నుంచి అధిక నిధులను మంజూరు చేస్తానని హామీ ఇచ్చారన్నారు. గిరిజన తండాలు, గ్రామాల్లో మౌలిక సదుపాయాల ఏర్పాటుకు త్వరలోనే ప్రత్యేక కార్యాచరణ రూపొందించి ఆ దిశగా ముందుకు సాగుతానన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ కరుణ, సేవాలాల్ కమిటీ అధ్యక్షుడు రామునాయక్, ఉపాధ్యక్షుడు బన్సీలాల్, ప్రధాన కార్యదర్శి నరేశ్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ అజయ్‌ప్రసాద్, నాయకులు రోహిత్ మహరాజ్ పాల్గొన్నారు.

కులకచర్ల : టేకుల తండాలో పూజలు నిర్వహిస్తున్న గిరిజనులు

కులకచర్ల : గురువారం కులకచర్ల మండల కేంద్రంలో ససంత్‌సేవాలాల్ మహరాజ్ జయంతిని గిరిజనులతో కలిసి కులకచర్ల ఎంపీపీ సత్యహరిశ్చంద్ర, జడ్పీటీసీ రాందాస్‌నాయక్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచులు సంఘం అధ్యక్షుడు శంకర్‌నాయక్, నాయకులు జానకీరాం, శివరాంనాయక్, రాజేందర్, వివిధ గ్రామాల గిరిజన సంఘాల నాయకులు, గిరిజన ప్రజలు పాల్గొన్నారు.

తుపాకుల తండాలో

కులకచర్ల మండల పరిధిలోని తుపాకుల తండాలో సంత్ సేవాలాల్ జయంతిని ఘనంగా నిర్వహించారు.

గిరిజనులు మరింత అభివృద్ధి సాధించాలి

పరిగి, ఫిబ్రవరి 15 : సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతిని పరిగిలో ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సేవాలాల్ మహరాజ్ జయంతిని కేసీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలని నిర్ణయించిందని గుర్తు చేశారు. గిరిజనులు మరింత అభివృద్ధి సాధించాలని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైర్మన్ ముకుంద అశోక్, ఎంపీపీ కరణం అరవిందరావు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎ.సురేందర్, బీఆర్ఎస్ నాయకులు బి.ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ ఎస్.భాస్కర్, మాజీ సర్పంచ్ రాములు, బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు సంతోశ్, కౌన్సిలర్లు నాగేశ్వర్, వెంకటేశ్, నాయకులు బి.రవికుమార్, తాహేర్, సేవ్యా నాయక్, ఆసిఫ్ తదితరులు పాల్గొన్నారు.


పరిగి : సంత్ సేవాలాల్ మహరాజ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి

కులకచర్లలో సేవాలాల్ జయంతి సందర్భంగా ఊరేగింపు నిర్వహిస్తున్న గిరిజన సంఘాల నాయకులు

భోగ్ భండార్ పూజల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే, గిరిజనులు

గిరిజనుల ఆరాధ్యదైవం సంత్ సేవాలాల్

కొడంగల్, ఫిబ్రవరి 5: గిరిజనుల ఆరాధ్యదైవం సంత్ సేవాలాల్ అని మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి అన్నారు. గురువారం సంత్ సేవాలాల్ జయంతిని పట్టణంలో పెద్ద ఎత్తున నిర్వహించారు. అంతకుముందు గిరిజనులు ర్యాలీ నిర్వహించి, భోగ్ భండార్ కార్యక్రమంలో సంత్ సేవాలాల్ మహరాజ్‌కు పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరజనుల ఆరాధ్యదైవం సంత్ సేవాలాల్ మహరాజ్ అన్నారు. గిరిజనులు సేవాలాల్ ఆశయసాధనకు పాటుపడాలని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం బంజారా భవన్ నిర్మాణానికి రూ.20కోట్లు, సంత్ సేవాలాల్ మందిర నిర్మాణానికి మరో రూ.5కోట్లు మంజూరు చేసి గిరిజనుల ఆకాంక్షలు తీర్చాలని కోరారు. అదేవిధంగా మద్దూర్ మండలంలోని బావోజీ దేవాలయ జాతర వచ్చే నెల ప్రారంభం కానుందని, గిరిజనులు ఆరాధ్య దైవం కాబట్టి ఆలయ అభివృద్ధికి కూడా రూ. 25కోట్లు మంజూరు చేయాలని తెలిపారు. బావోజీ ఆలయ ప్రాంతంలోని బ్రిడ్జి నిర్మాణానికి గతంలో కేసీఆర్ ప్రభుత్వం రూ. 8లక్షలు మంజూరు చేసి బ్రిడ్జి నిర్మాణం చేపట్టడం జరిగిదని ప్రస్తుతం బ్రిడ్జి పనులు చివరి దశలో ఉన్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో కడా ప్రత్యేకాధికారి వెంకట్‌రెడ్డి, ఎంపీపీ ముద్దప్ప దేశ్‌ముఖ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నందారం ప్రశాంత్, శుభాష్‌నాయక్, నియోజకవర్గ పరిధిలోని గిరిజనులు పాల్గొన్నారు.

బొంరాస్‌పేట : మండలంలోని బొట్లవానితండాలోని సేవాలాల్ మారెమ్మ దేవాలయంలో మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి సేలావాల్ మహరాజ్‌కు పూజలు చేశారు. సేవాలాల్ మహరాజ్ చేసిన సేవలను ఆయన కొనియాడారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ శ్రావణ్‌గౌడ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కోట్ల యాదగిరి, ఎంపీటీసీ తిరుపతయ్య, నాయకులు నెహ్రూనాయక్ పాల్గొన్నారు. బొంరాస్‌పేట మండల కేంద్రంలో వివిధ గ్రామాలకు చెందిన గిరిజనులు సేవాలాల్ భారీ చిత్ర పటాలతో ట్రాక్టర్లపై ర్యాలీ నిర్వహించారు. అనంతరం సమావేశం నిర్వహించి సేవాలాల్ సేవలను కొనియాడారు.

బొంరాస్‌పేటలో సేవాలాల్ జయంతిలో పాల్గొన్న మహిళలు

మున్సిపల్ కమిషనర్లకు ఘన సన్మానం

పరిగి, ఫిబ్రవరి 15 : పరిగి మున్సిపల్ కమిషనర్‌గా పనిచేసి బదిలీపై వెళ్తున్న శ్రీనివాసన్, కొత్తగా మున్సిపల్ కమిషనర్‌గా పదవీ బాధ్యతలు చేపట్టిన వెంకటయ్యలను గురువారం మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్ సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేసిన అధికారులు చిరస్థాయిగా గుర్తుంటారన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు ఎదిరె కృష్ణ, నాగేశ్వర్, వెంకటేశ్, నాయకులు ఎ.కృష్ణ, బి.రవికుమార్, మీర్ తాహెర్‌అలీ, మల్లేశ్‌యాదవ్, మేనేజర్ సంపత్‌కుమార్, మున్సిపల్ ఉద్యోగులు పాల్గొన్నారు.

17న టెంకాయల వేలం

బొంరాస్‌పేట, ఫిబ్రవరి 15 : దుద్యాల మండలంలోని పోలేపల్లిలో ఈ నెల 29 నుంచి నిర్వహించే ఎల్లమ్మ దేవత జాతర బ్రహ్మోత్సవాల్లో టెంకాయలు, లడ్డూ ప్రసాదం, పులిహోర అమ్ముకోవడానికి ఈ నెల 17వ తేదీన దేవాలయం ప్రాంగణంలో బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు ఆలయ మేనేజర్ రాజేందర్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఫిబ్రవరి 29 నుంచి మార్చి 15 వరకు, మార్చి 16 నుంచి వచ్చే ఏడాది జాతర వరకు టెంకాయలు అమ్ముకోవడానికి, ఏడాది పాటు లడ్డూ, పులిహోర అమ్ముకోవడానికి వేలం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ నెల 6వ తేదీన నిర్వహించిన వేలంలో వ్యాపారులు ఎక్కువ సంఖ్యలో రాకపోవడంతో వాయిదా వేసి 17వ తేదీన తిరిగి నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. వేలంలో పాల్గొనేవారు వేలం పాటకు గంట ముందు నిర్ణయించిన డిపాజిట్ చెల్లించి వేలంలో పాల్గొనాలని రాజేందర్‌రెడ్డి తెలిపారు.

వైభవంగా ధ్వజ స్తంభాల ప్రతిష్ఠాపన

పెద్దేముల్, ఫిబ్రవరి 15 : మండల పరిధిలోని ఇందూరు గ్రామంలో గురువారం జరిగిన శ్రీ ఆంజనేయ స్వామి, వీరభద్రస్వామి దేవాలయాల ధ్వజ స్తంభ ప్రతిష్ఠాపనలో స్థానిక నాయకులతో కలిసి తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై పూజలు చేశారు. ఆయన వెంట జడ్పీటీసీ ధారాసింగ్, నాయకులు ఇందూరు ప్రకాశ్, మహిపాల్ రెడ్డి, జితేందర్‌రెడ్డి, పటేల్ శ్రీశైలం, నర్సింహులు, నర్సింహులు, మల్లేశం, బాలు యాదవ్, చంద్రశేఖర్, కిరణ్‌కుమార్, వెంకట్, బాల్‌రెడ్డి, ఎంపీటీసీ పటేల్ ప్రవీణ్‌కుమార్, గ్రామస్తులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో మల్లికార్జున స్వామి పల్లకీ సేవ

కులకచర్ల, ఫిబ్రవరి 15 : మండల కేంద్రంలోని అయ్యప్ప స్వామి ఆలయ ఆవరణలో ఉన్న మల్లికార్జున స్వామి పల్లకీ సేవా కార్యక్రమాన్ని గురువారం రాత్రి భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అయ్యప్పస్వామి ఆలయం నుంచి చెర్ల హనుమాన్ ఆలయం వరకు స్వామివారి విగ్రహాన్ని ఊరేగించారు. ఈ సందర్భంగా డీజేతో పాటు భజనలు చేశారు. మల్లికార్జున సేవా సమితి అధ్యక్షుడు చెన్నయ్య ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

నేడు అయ్యప్ప కొండపై మహాపడిపూజ

కులకచర్లలోని అయ్యప్పస్వామి ఆలయంలో శుక్రవారం ద్వాదశ జ్యోతిర్లింగాల మహాపడిపూజను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు శివస్వాములు పాల్గొంటారని తెలిపారు. మల్లికార్జున సేవా సమితి, చంద్రశేఖర్, కార్తీక్ గురుస్వాముల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు బోలు సాని భీంరెడ్డి, శ్రీధర్‌రెడి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తారని తెలిపారు.

ప్రజారోగ్యానికి పారిశుధ్య కార్మికుల కృషి

రుద్రారంలోని రైతువేదికలో గ్రామ పంచాయతీ కార్మికులను సన్మానిస్తున్న ఎంపీపీ ముద్దప్ప దేశ్‌ముఖ్

కొడంగల్, ఫిబ్రవరి 15: ప్రజారోగ్యాన్ని కాపాడటానికి పంచాయతీ పారిశుధ్య కార్మికులు ఎంతో కృషి చేస్తున్నారని ఎంపీపీ ముద్దప్ప దేశ్‌ముఖ్ అన్నారు. మండలంలోని రుద్రారం గ్రామంలో స్వచ్ఛత వారోత్సవాల్లో భాగంగా గురువారం పంచాయతీ పారిశుధ్య కార్మికులను ప్రజాప్రతినిధులతో పాటు అధికారులు సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా రుద్రారం గ్రామంలోని రైతువేదికలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మూడు సంవత్సరాల క్రితం కరోనా సమయంలో పారిశుధ్య కార్మికులు విశేష సేవలు అందించినట్లు గుర్తు చేశారు. నేడు గ్రామాల్లో స్వచ్ఛత నెలకొని గ్రామాలు ఆరోగ్యంగా మారినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ విజయ్‌కుమార్‌తో పాటు చిట్లపల్లి మాజీ సర్పంచ్ వెంకట్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నందారం ప్రశాంత్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు యూసూఫ్‌తో పాటు కాంగ్రెస్ నాయకులు వెంకటయ్యగౌడ్, రాంరెడ్డి, ఆనంద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సదరం క్యాంపును సద్వినియోగం చేసుకోవాలి

దోమ, ఫిబ్రవరి 15 : దివ్యాంగులు, బుద్ధిమాంద్యం, చెవుడు, మూగ, అంధులు తదితర అంగవైకల్యం ఉన్నవారు సదరం క్యాంపునకు హాజరు కావాలని దోమ మండల ఏపీఎం సురేశ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 17న ఉదయం 11 గంటల నుంచి మీసేవా కేంద్రాల్లో స్లాట్ బుక్ చేసుకోవాలని మీసేవా కేంద్రాల్లో స్లాట్ బుక్ చేసుకున్న వారికి ఏ తేదీన ఏ దవాఖానలో సదరం క్యాంపునకు హాజరు కావాలో వివరాలతో సహా వస్తుందన్నారు. ఈ క్యాంపునకు సదరం సర్టిఫికెట్ పొంది సర్టిఫికెట్ కాల పరిమితి అయిపోయిన వారితో పాటు కొత్తగా స్లాట్ బుక్ చేసుకున్న వారు హాజరు కావచ్చని పేర్కొన్నారు.

గ్రామ పరిసరాల శుభ్రతకు కృషి చేయాలి

కులకచర్ల మండలం సాల్వీడ్‌లో మాజీ సర్పంచ్ బాలయ్య దంపతులను సన్మానిస్తున్న ఎంపీపీ సత్యహరిశ్చంద్ర, నాయకులు


కులకచర్లలో కార్మికుల సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న తహసీల్దార్ మురళీధర్

కులకచర్ల, ఫిబ్రవరి 15 : గ్రామాల్లో పరిసరాల శుభ్రతకు కార్మికులు కృషిచేయాలని కులకచర్ల తహసీల్దార్ మురళీధర్, ఎంపీడీవో రామకృష్ణ నాయక్ పేర్కొన్నారు. గురువారం కులకచర్ల మండల కేంద్రంలో తహసీల్దార్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో కార్మికులను ఘనంగా సన్మానించారు. బండవెల్కిచర్ల, అంతారం పంచాయతీ కార్యాలయాల్లో నూతనంగా ఎంపీడీవోగా బాధ్యతలు చేపట్టిన రామకృష్ణ నాయక్‌ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల శుభ్రతలో పంచాయతీ కార్మికుల పాత్ర గొప్పదని అన్నారు. దీనికి గ్రామస్తులు తడి, పొడి చెత్తను వేరు చేసి గ్రామ పంచాయతీ ద్వారా కేటాయించిన ట్రాక్టర్‌లో వేయాలని అన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీటీసీ ఆనందం, అంతారంలో పంచాయతీ కార్యదర్శి ఎల్లమ్మ, గ్రామస్తులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

గ్రామ పరిపాలనలో ఉత్తమ సేవలు అభినందనీయం

కులకచర్ల, ఫిబ్రవరి 15 : గ్రామ పరిపాలనలో ఉత్తమ సేవలు అందించడం అభినందనీయమని కులకచర్ల ఎంపీపీ సత్యహరిశ్చంద్ర అన్నారు. గురువారం కులకచర్ల మండల పరిధిలోని సాల్వీడ్ గ్రామంలో మాజీ సర్పంచ్ బాలయ్య దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాభివృద్ధికి కృషిచేసిన మాజీ సర్పంచ్ బాలయ్య సేవలు ప్రశంసనీయమని అన్నారు. సాల్వీడ్ గ్రామంలో ఉత్తమ సేవలు అందించిన మాజీ సర్పంచ్ బాలయ్యను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షుడు భీంరెడ్డి, కులకచర్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బీఎస్ ఆంజనేయులు, బ్లాక్ 2 అధ్యక్షుడు కర్రె భరత్‌కుమార్, మాజీ ఎంపీపీ అంజిలయ్యగౌడ్, మాజీ సర్పంచ్ వెంకటయ్యగౌడ్, ప్రత్యేక అధికారి కరీమ్, పంచాయతీ కార్యదర్శి రాజు, నాయకులు హన్మంతు, లక్ష్మయ్య, లాలు, హన్మంత్, గ్రామస్తులు పాల్గొన్నారు.

కులకచర్ల ఎస్సై శ్రీశైలం బదిలీ

కులకచర్ల, ఫిబ్రవరి 15 : కులకచర్లలో ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న శ్రీశైలంను బంట్వారం పోలీస్ స్టేషన్‌కు బదిలీ చేశారు. వికారాబాద్ ఎస్సై అన్వేశ్‌రెడ్డి ఇక్కడికి బదిలీ అయ్యారు.

తండ్రిని చంపిన తనయుడు

వికారాబాద్, ఫిబ్రవరి 15 : కత్తితో తండ్రిని చంపిన ఘటన వికారాబాద్ జిల్లా మోమిన్‌పేట మండలంలో జరిగింది. గురువారం మోమిన్‌పేట పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మోమిన్‌పేట మండలం చంద్రయాన్‌పల్లి గ్రామానికి చెందిన పుంటికూర నర్సింహులు(70)ను బుధవారం రాత్రి కుటుంబ కలహాలతో కుమారుడు అనంతరాములు కత్తితో తండ్రిపై దాడి చేశాడు. దీంతో తీవ్ర రక్తస్రావం కావడంతో నర్సింహులు అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ విషయంపై పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

వికారాబాద్, ఫిబ్రవరి 15 : వికారాబాద్ మున్సిపల్ కార్మికుడిగా పని చేసిన లక్ష్మయ్య కుటుంబానికి గురువారం మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్‌పర్సన్ మంజుల రూ.10వేలు ఆర్థిక సాయాన్ని వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. అంత్యక్రియలకు మరో రూ.5వేలు అందజేశారు. వాటర్ సప్లై సెక్షన్‌లో పనిచేస్తున్న కార్మికుడు లక్ష్మయ్య గుండెపోటుతో మృతి చెందాడు.

రౌడీషీటర్లకు సీఐ కౌన్సిలింగ్

పరిగి టౌన్, ఫిబ్రవరి 15 : రౌడీషీటర్లు అనవసర కేసుల్లో జోక్యం చేసుకుంటే కఠిన చర్యలు తప్పవని పరిగి సీఐ శ్రీనివాస్ హెచ్చరించారు. గురువారం సీఐ కార్యాలయంలో రౌడీషీటర్లకు కౌన్సిలింగ్ ఇచ్చారు. ఎలాంటి కేసులో జోక్యం చేసుకోవద్దని సత్ప్రవర్తన కలిగి సమాజంలో అందరితో మంచిగా మెలగాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో ఎస్సై సంతోష్‌కుమార్ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
WANTED
★ హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. Ph: 9640468899 / 9640258899.
NT-319437-All
గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

బొలెరో, స్కూటీ ఢీ.. వ్యక్తి మృతి

చిన్నయ్య (ఫైల్)

బొంరాస్‌పేట, ఫిబ్రవరి 15 : స్కూటీ, బొలెరో వాహనం ఢీకొని వ్యక్తి మృతి చెందిన ఘటన గురువారం రాత్రి బొంరాస్‌పేట పోలీస్ స్టేషన్ పరిధిలోని బొట్లవానితండా సమీపంలో హైదరాబాద్-బీజాపూర్ జాతీయ రహదారిపై జరిగింది. పోలీసుల కథనం ప్రకారం మండలంలోని మహాంతిపూర్‌కు చెందిన అచ్చమొల్ల చిన్నయ్య (42) గురువారం రాత్రి తుంకిమెట్ల నుంచి మహాంతిపూర్‌కు స్కూటీపై వెళ్తుండగా బొట్లవానితండా సమపంలో ఎదురుగా వస్తున్న బొలెరో వాహనం స్కూటీని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో చిన్నయ్య తలకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న ఎస్సై అబ్దుల్ రవూఫ్ ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిగి మార్చురికీ తరలించారు. మృతుడికి భార్య కిష్టమ్మ, కొడుకు శివకుమార్, కూతురు సరస్వతి ఉన్నారు.

ఘనంగా హనుమాన్ ఆలయ వార్షికోత్సవం

పరిగి, ఫిబ్రవరి 15 : పరిగి మండలంలోని నస్కల్ గ్రామంలోని హనుమాన్ ఆలయం వార్షిక ఉత్సవాల్లో భాగంగా బుధవారం రాత్రి గంగాహారతి కార్యక్రమం నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని ఆలయ బావి చుట్టూ ప్రదక్షిణలు చేసి గంగకు హారతులిచ్చారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మేడిద పద్మమ్మ, నాయకులు మేడిద రాజేందర్ దంపతులు, గ్రామ పెద్దలు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
Telangana Today
FOR LOCAL TO GLOBAL NEWS
పుట్టినరోజు, పదవీ విరమణ, వార్షికోత్సవ శుభాకాంక్షలు, వర్ధంతి, జయంతి, లీగల్ నోటీసులు మరియు ఇతర ప్రకటనల కొరకు ఈ దిగువ తెలిపిన నెంబర్లపై సంప్రదించగలరు.
ప్రకటనల విభాగం సెల్: 80966 77655
వికారాబాద్/పరిగి/శంకర్‌పల్లి/తాండూర్/కొడంగల్ 80966 77668
జిల్లాహెంపట్నం/మహేశ్వరం : 80966 77962